# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 331 | వరంగల్ | మంగళవారం, 12 అక్టోబర్ 2026 | పేజీలు : 02



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745








# ఎన్ షాపింగ్ మాల్ ప్రారంభం

## హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన N షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హన్మాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి షాపింగ్ మాల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె షాపింగ్ మాల్ యాజమాన్యాని




కి శుభాకాంక్షలు తెలిపారు. నూతన వ్యాపార సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులోకి రావడం వల్ల స్థానిక ప్రజలకు అవసరమైన వస్తువులు సులభంగా లభించడంతో పాటు, వ్యాపార అభివృద్ధికి కూడా దోహదపడతాయని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, షాపింగ్ మాల్ యాజమాన్యం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### శుభాకాంక్షలు తెలిపిన తాటికొండ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన దుస్సా నరేష్ నూతనంగా ఏర్పాటు చేసిన N షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన డాక్టర్ తాటికొండ రాజయ్య దుస్సా నరేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.





### శ్రీగాయత్రీ దేవి అలంకరణలో చండిక అమ్మవారు

జనగాం జిల్లా పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండవ రోజు రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

- పాలకుర్తి వాణి, పాలకుర్తి

# కార్యకర్తలకు ఝాన్సీ రెడ్డి ఆత్మీయ పలకరింపులు

**పాలకుర్తి వాణి, కొడకండ్ల** : జనగామ జిల్లా కొడకండ్ల మండలం,గిర్ని తండా చౌరస్తా వద్ద తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తన కుమారుడు రాజా రామ్మోహన్ రెడ్డి,మనవరాలు మాన్వీరెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి కార్యకర్తలతో కలిసి టీ తాగుతూ సరదాగా ముచ్చటించారు.ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి కార్యకర్తలతో గడిపిన ఝాన్సీరెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.తమ నాయకురాలు ఆప్యాయంగా పలకరిస్తూ తమతో కలిసి సమయం గడపడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.నాయకురాలికి,కార్యకర్తలకు మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఝాన్సీ రెడ్డి చాటుకుంది.కార్యకర్తలే పార్టీకి బలం వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం నాయకుని లక్షణం అన్న నానుడిని ఝాన్సీరెడ్డి నిరూపించింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్,యూత్ అధ్యక్షుడు



దూదిమెట్ల యాకేష్,మండల నాయకులు అందె యాకయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స.హక్ చట్టం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, సమాచార హక్కు చట్టం 21వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, సహ చట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షులు గడ్డం వరుణ్ బాబు ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో,



ఎంపీడీవో వేదావతి చేతుల మీదుగా కేక్ కట్ చేసి సహ చట్టం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడవెల్లి సోమ శేఖర్ మాదిగ, నాయకులు ఎడవెల్లి రమేష్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆ రైతు గోస ఎవరికి పట్టింపు లేదా?

- **12 నెలలు అవుతున్న.. పట్టించుకోవడం లేదు**
- **చేసిన పనికి బిల్లు ఇప్పించండి**

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** జాతీయ ఉపాధి హామీ పథకంలో వల్మిడి గ్రామానికి చెందిన మోకాటి ఎల్లయ్య స్థలంలో పశువుల కొట్టం నిర్మాణం చేపట్టారు. ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అధికారులు వచ్చి పశువుల కొట్టడానికి ముగ్గు పోసి మార్కింగ్ కూడా ఇచ్చారు. రైతు మోకాటి ఎల్లయ్య వారిచ్చిన ప్రకారము నిర్మాణ పనులు అనుకున్న స్థాయిలో చేపట్టారు. సిబ్బంది రికార్డు పూర్తి చేసినప్పటికీ చెక్కు ఈ విషయంలో ఎంపీడీవో వేదవతి ఇవ్వడం లేదు. కాలయాపన చేస్తున్నారు. జిల్లా ఆఫీసులో ప్రజావాణిలో, పాలకుర్తి ప్రజావాణిలో తనకు చెక్కు ఇప్పించాలని వినతులు అందజేసిన ఆయనకు ఇప్పటివరకు చెక్కు మాత్రం రాలేదు. పైగా ఎంతో అనవసర కాలయాపన కారణంగా ఆర్థికంగా కూడా ఆయన చితికిపోయారు. పశువుల కొట్టం పూర్తి చేసి 12 నెలలు పూర్తయినప్పటికీ బిల్లు విషయంలో






మాత్రం అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని రైతు బహిరంగంగా బయటికి వచ్చి కన్నీటి పర్యంతమైతున్నారు. తనను కాపాడేది ఎవరు? చెక్కు ఇప్పించేది ఎవరు? అంటూ అడిగిన వాళ్ళను తెలిసిన వారికి ప్రాధేయపడుతున్నారు. అయినా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. ఆ రైతు గోసను పట్టించుకోవడం లేదన్న వాదన బలంగా వినిపిస్తుంది. గతంలోనూ పశువుల కొట్టం చెక్కుల జారీలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు చేతివాటం చూపిన సంఘటన కలకలం విషయం తెలిసిందే. అప్పట్లో పాలకుర్తి వాణి దినపత్రికలో ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అయినా మరోసారి అలాంటి పరిస్థితి ఓ రైతుకు రావడంతో పలువురు అధికారుల పనితీరుపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# గూడూరు సొసైటీ అధ్యక్షుడిగా పూజారి కుమారస్వామి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర ఆలయంలో గూడూరు సొసైటీ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో నూతన కమిటీ అధ్యక్షునిగా పూజరి కుమారస్వామి నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పొన్న సోమయ్య, ప్రధాన కార్యదర్శి పులి కొమురెల్లి, కోశాధికారి పూజారి దేవయ్య, గౌరవ సభ్యులు పూజారి బంజర, పొన్నం పెద్ద యాకయ్య, పులి యాదయ్య, పులి సదయ్య, కందుల సంతోష్, మూడు మహేందర్, రంగు రాజు, పులి శ్రీనివాస్, పొన్నం అనిల్, పూజారి రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు పూజారి కుమార్ స్వామి మాట్లాడుతూ గూడూరు సొసైటీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు.



# లక్ష్మక్కపల్లిలో మారుతి వాటర్ ప్లాంట్ ప్రారంభం

- **రిబ్బన్ కట్ చేసి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసిన మారుతి వాటర్ ప్లాంట్ ను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హన్మాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ నిర్వాహకులు శ్రీనివాస్ కి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఇలాంటి ప్లాంట్లు ఉపయోగపడతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.









# రైతు నేస్తం కార్యక్రమానికి కలెక్టర్ హాజరు

జనగామ, పాలకుర్తి వాణి: జనగామ మండలం చీటకోడూరు రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఎస్ఈ ఎన్పీడీసీఎల్ సంపత్ రెడ్డి, డీహెచ్ఎస్ఓ నర్సయ్య, ఏపీడీ నూరుద్దీన్, డీసీఓ కరుణ, ఏడీఏ అపర్ణ, ఎంపిడిఓ మహేష్ నాయక్, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, సర్పంచి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సోమన్న ఆలయంలో వేలం పాట వాయిదా

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించాల్సిన కొబ్బరికాయలు, వాహన పూజా సామగ్రి (అభిషేకం పూజా సామాగ్రి సామగ్రిమినహాయించి), తలనీలాలు, కొబ్బరిచిప్పలు పోగు చేసుకునే హక్కు లైసెన్స్ కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాట దారులు షెడ్యూలు ఎవరు కొనుగోలు చేయకపోవడంతో సీల్ టెండర్ కం బహిరంగ వేలం వాయిదా వేసినట్లు ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. తిరిగి వేలంపాట నిర్వహించే తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు ఆమె తెలిపారు.






# సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

**డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణనాయక్**

**పాలకుర్తి వాణి, జనగామ :** ఏఐసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్, YTDA మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (CEC) జ్ఞానేష్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341